అత్యం సోమేశ్వరరావు సమర్పించు సూర్య చిత్రా వారి

పెళ్ళిరోజు

దర్శకత్వం

మానాపురం

నిర్మాతలు

M.S. శ్రీరామ్

K. నాగేశ్వరరావు



తారాగణం

హరనాథ్	....	జమున
రేలంగి	....	గీతాంజలి
పద్మనాభం	....	హేమలత
విజయకుమార్	....	పండరీబాయి
రావి కొండలరావు	....	ఉదయలక్ష్మి
నాగరాజారావ్	....	విద్యశ్రీ
అన్నపూర్ణ	....	బేబీ ఇందిర

ఏడిద నాగేశ్వరరావు, సువాసు, రామచంద్రరావు కృష్ణారెడ్డి, రవికుమార్, పంచాది స్వామి, పగడాల తిరుపతిరావు, డి. ఆర్. దాస్, రఘురామ్, గంటి భుజంగరావు, వి. రంగనాథ్ మొదలగువారు.

★

నిర్మాతలు :

ఎం. ఎస్. శ్రీరామ్ ... కె. నాగేశ్వరరావ్

దర్శకుడు : పూనాపురం

శ్రీ దంతులూరి వెంకమ్మగారు

కథా సంగ్రహము

పెళ్ళి అనేది జీవితంలో ప్రతివారికి మరువలేని ఒక పవిత్ర ఘట్టం -

రాజు భజగోవిందాలు పెళ్లి పెడాకులు లేని శుద్ధ బ్రహ్మచారులు. ఉద్యోగాల వేటలో తిరుగుతూ వాళ్ల అనేక విచిత్ర సంఘటనల్ని ఎదుర్కొంటుంటారు. ఇంటి అద్దెకూడా కట్టలేని పరిస్థితిలో వారుంటారు. పక్కింటి పాప బుజ్జి తప్ప వారిపై సానుభూతి కూడా చూపేవారు లేరక్కడ.

బలవంతపు పెళ్ళి తప్పించేందుకు తన చెల్లెలు రాధను రాజువద్ద రెండు రోజులు తలదాచుకొనేందుకు పంపుతున్నట్టు రవి ఉత్తరం వ్రాస్తాడు. అందుకని రాజు స్టేషనుకు వెళ్తాడు రాధను తీసుకొచ్చేందుకు. స్టేషనులో తనకు తారసపడిన ఒక అమ్మాయిని రాధ అనుకొని ఆమెను మర్యాదగా తీసుకువచ్చి ఒక హోటల్లో బస ఏర్పాటు చేయబోతాడు. కాని ఆ అమ్మాయి అక్కడ ఉండడానికి ఇష్టపడనందున రాజు ఆమెను తన రూముకే తీసుకువస్తాడు. ఆడవాళ్లు తమ గదిలో ఉండడానికి వీల్లేదని మొదట పేచీపెట్టినా భజగోవిందం ఆ అమ్మాయిలోని అమాయకత్వానికీ, నిస్సహాయతకి జాలిపడి తమతోపాటే ఉండడానికి అంగీకరిస్తాడు. క్రమంగా ఆ అమ్మాయిలోని అమాయకత్వానికి రాజు భజగోవిందాల అభిమానం ఆప్యాయతలకు దారితీస్తుంది. అంతేకాదు ఇరుగు పొరుగు వారికికూడా రాధ అంటే అమితమైన అభిమానం ఏర్పడుతుంది.

కొన్నాళ్ళకు రవి నుండి రాజుకు లెటరు వస్తుంది. పరిస్థితులు చక్కబడినందున తన చెల్లెలు రాధను మద్రాసు పంపనక్కరలేకపోయిందని ఆ ఉత్తరంలోని సారాంశం. ఇన్నాళ్లూ రాధ అనుకుంటున్న ఈ అమ్మాయి ఎవరు ?... తన పేరేంటో, తానెవరో తనకేమీ తెలియదంటుంది ఈ రాధ. దానితో ఆమెను ఒక మోసకత్తెగా నిర్ణయించి ఆ యింటినుండి రాధను వెళ్ళగొట్టాలని రాజు భజగోవిందాలు ప్లానువేస్తారు. అది పసిగట్టిన రాధ ఎవరికి చెప్పకుండా ఆ యింటి నుండి వెళ్ళిపోతుంది. ఆమె వెళ్ళిన తర్వాత రాధ లేనిలోటు రాజుకు తెలియవస్తుంది. ఎంతో బాధపడతాడు. అజ్ఞాతంగా ఆమెను ప్రేమించాడని రాజు అప్పుడు తెల్సుకుంటాడు. రాధకోసం రాజు అనేకచోట్ల వెదుకుతాడు. చివరకు తన యింట్లోనే రాధను కలుసుకుంటాడు. అప్పుడు తన మనసులోగల ప్రేమను ఆమెకు వ్యక్తం చేస్తాడు రాజు. ఇద్దరూ మనసులు కలుపుకొంటారు. హద్దులు తెలియని ప్రేమలో ఇద్దరూ మునిగితేల్తారు -

ఉద్యోగాల వేటలో తిరుగుతున్న భజగోవిందం కమల అనే అమ్మాయితో ఒక ఆఫీసులో పరిచయం ఏర్పడుతుంది. భార్యాభర్తలకు మాత్రమే ఉద్యోగాలు ఇస్తాం అని ఆ ఆఫీసులో ఒక రూలు ఏర్పాటయి ఉన్నందున కమల తన భార్య

అని చెప్పి భజగోవిందం ఉద్యోగం సంపాదిస్తాడు. కమలకుకూడా ఉద్యోగం ఇప్పిస్తాడు. ఈ తతంగం కమలకు తెలియదు. ఓనాడు భజగోవిందం ఆడిన నాటకం బైటపడుతుంది. కమల భజగోవిందాన్ని తిట్టి కొట్టబోతుంది. భజగోవిందం తప్పించుకొని పారిపోతాడు.

రాధ, రాజులకు పెళ్ళి నిశ్చయమౌతుంది. పెళ్ళిరోజుకు ముందురోజు రాధ కారు ప్రమాదానికి గురౌతుంది. ఆనందబాబు, గోపాల్ తమ కారుక్రింద పడిన రాధను హాస్పిటల్‌లో చేరుస్తారు - ఆమె తన కూతురు మాధవి అని, ఆరు నెలల క్రితం హైదరాబాదులో ఒక ప్రమాదానికి గురై గతం మర్చిపోయి కనపడకుండా పోయిందనీ, తిరిగి ఈ ప్రమాదానికి గురైందని ఆమె నెలాఅయినా ప్రాణాలు నిలబెట్టి కాపాడమని డాక్టరును కోరుతాడు ఆనందబాబు. డాక్టరు చేసిన చికిత్స వల్ల ఆమె కోలుకుంటుంది. తండ్రి ఆనందబాబును, ప్రక్కనే కూర్చున్న తన బావ గోపాలును గుర్తుపడుతుంది. రాధగా గడిపిన జీవితం మర్చిపోతుంది. తమ మాధవి ఎలా దొరికిందో భార్యకు వివరిస్తూ, మద్రాసులో జరిగిన సంఘటన ప్రస్తావిస్తే మళ్ళీ మాధవి ప్రమాదానికి గురి కావచ్చని డాక్టరు చెప్పినట్టు ఆనందబాబు తన భార్యకు చెప్తాడు.

ఆనాటి రాత్రి ఆనందబాబును ఫోనులో ఎవరో పిలువగా వెళ్ళి ఫోనులో మాట్లాడతాడు. వెంటనే ఉన్నపాళంగా తాను బయలుదేరి ఊరవతల టెలిఫోను బూత్‌వద్ద ఆ వ్యక్తిని కలుసుకుంటాడు. ఆమె గౌరి. మూర్తీభవించినట్లు — మూమ్మూర్తులా తన కూతురు మాధవిని పోలివుంటుంది. ఆమె తనకూ, ఒకనాటి తన ప్రియురాలు సావిత్రికీ, పుట్టిన బిడ్డ అని తెలుసుకుంటాడు. చావు బ్రతుకుల్లో వున్న తనతల్లి సావిత్రిని చివరసారిగా వచ్చి చూడమని గౌరి తండ్రిని ప్రాధేయపడుతుంది. కాని ఆనందబాబుకు తన అంతస్థు అడ్డువస్తుందని గౌరి కోరికను నిరాకరిస్తాడు. కావలిస్తే డబ్బు సహాయం చేస్తానంటాడు. అందుకు గౌరి అంగీకరించక బాధతో వెళ్ళిపోతుంది.

గౌరి యింటికి వెళ్ళేసరికి సావిత్రి చివరి ఘడియల్లో ఉంటుంది. ఏనాటికైనా గౌరి తన తండ్రి నీడలో బ్రతకాలని సావిత్రి గౌరిని కోరుతుంది. ఆనందబాబు గౌరిని తనబిడ్డగా అంగీకరించిననాడు ఇది వారికి అందజేయి అని ఒక లాకెట్ గౌరి చేతికిచ్చి సావిత్రి శాశ్వతంగా కన్నుమూస్తుంది.

పక్కింటి ఒక సంఘ సేవకురాలు గౌరిపై జాలిపడి తనతోపాటు హైదరాబాదు తీసుకుపోతుంది.

రాధ కనపడనందున రాజు ఆమెకోసం వెతికి వెతికి నిరాశచెంది మనోవేదనకు గురవుతాడు.

హైదరాబాదులో రాధను కారులో పోతూండగా చూశానని పక్కింటి శాస్త్రి రాజుకు తెలియజేయగా రాజు వెంటనే హైదరాబాదు బైలుదేరతాడు.

మాధవి తన బావ గోపాల్‌తో కలసి కారులో కూచొని పోతూండగా రాజు చూస్తాడు. పలకరించాలనుకుంటాడు. కాని మాధవి రాజును పోల్చుకోనకుండా వెళ్ళి పోతుంది. ఆ సంఘటన ఆమె నిర్లక్ష్యతగా భావించి అవమానంతో రాజు మతి పోగొట్టుకొని పోతూంటాడు. దారిలో కాకతాళీయంగా అతని బాల్యస్నేహితుడు శేఖర్ రాజును కల్సుకొని ఇంటికి తీసుకెళ్తాడు.

కమలా భజగోవిందాల విరోధం క్రమంగా స్నేహంగా మారి వాళ్ళిద్దరూ రిజిష్టరు మారేజీ చేసుకుంటారు. కమల ద్వారా అనుకోని ఆస్థి కల్సిరావడంవల్ల ఇద్దరూ బెంగుళూరుకు మకాం మారుస్తారు.

శేఖర్ పుట్టినరోజు పండుగకు పెద్ద పెద్ద వాళ్ళు వస్తారు. ఆనందబాబుకూడా తన కూతురు మాధవితోపాటు ఆ వేడుకలో పాల్గొనడానికి వెళ్తాడు. మాధవిని చూచి ఆవేదనతో రాజు ఆమెకు గతం గుర్తు చేయాలని ఒక పాట పాడతాడు. మాధవి రాజు పాటకు ముగ్ధురాలై అతనిని యదాలాపంగా అభినందిస్తుంది. ఆ అభినందన రాజులో మరింత ఆవేదన రగిలిస్తుంది.

రాధ తనను మోసగించి నట్టేటముంచిందని రాజు తలచి సరాసరి మాధవి యింటికి వెళ్ళి ఆమె నెదుర్కొంటాడు. రాజు చెప్పినదంతా కట్టుకథగా నిర్ధారణచేసి అవమానిస్తుంది మాధవి. ఆనందబాబుకూడా మాధవినే సమర్థిస్తాడు. అదే సమయంలో తండ్రితోమాట్లాడాలని వచ్చిన గౌరి జరిగినదంతా పొంచి వింటుంది. మాధవి రాజు జీవితంతో ఆటలాడి మోజు తీరాక మోసం చేసిందని గౌరి నిశ్చయించుకుంటుంది.

తాగి తూలి దారిలో పడిపోయిన రాజును భజగోవిందం గుర్తుపట్టి అతనిని బెంగుళూరు తీసుకువెళ్తాడు.

మాధవికి గోపాల్‌కు పెళ్ళి నిశ్చయమౌతుంది. తనని పెళ్ళికూతుర్ని చేస్తున్న సమయంలో మాధవి స్పృహతప్పి పడిపోతుంది. మాధవి గర్భవతి అని డాక్టరు చెప్తాడు. ఆ విషయం ఎవ్వరికీ కనీసం గోపాల్‌కి కూడా చెప్పకుండా మాధవికి అనారోగ్యంగా వుందనే సాకుతో పెళ్ళి ఆపుచేస్తాడు ఆనందబాబు. వ్యాపారనిమిత్తం గోపాల్ ఫారెన్ వెళ్తాడు.

రాజు ఆరోగ్యం దిగజారుతుంది. రాధకోసం కలవరిస్తాడు. పరిస్థితి ప్రమాదానికి దారితీస్తుంది. డాక్టరు సలహాపై రాధ నెలా అయినా తీసుకు వస్తానని భజగోవిందం హైదరాబాదు బయలుదేరుతాడు.

పార్వతి ప్రేరేపణవల్ల రాజును వెదికేందుకు బయలుదేరబోతున్న ఆనందబాబును గౌరి కల్సుకుంటుంది. గౌరి ఆనందబాబులకు వాగ్వాదం జరుగుతుంది. కూతురుగా అంగీకరించడానికి ఆనందబాబు ఒప్పుకోడు. నిర్దయగా తిరస్కరిస్తాడు. ఏనాటికైనా ఆనందబాబే తనను కూతురు అని ఒప్పుకొనేలా చేస్తానని శపథంచేసి గౌరి

ఆ యింటినుండి బైటకుపోతుంది. ఆనందబాబు ఇంటికివస్తున్న భజగోవిందం ఇంటి నుండి బైటకువస్తున్న గౌరినిచూసి రాధ అనుకొని పలకరించి రాజు పరిస్థితినిచెప్తాడు. వెంటనే తనతోబయలుదేరి రాకపోతే బ్రతకడని చెప్తాడు. తండ్రివద్ద తనుచేసిన శపథం ఫలించే అవకాశం అదేనని గ్రహించి గౌరి భజగోవిందంవెంట బయలుదేరు తుంది.

గౌరిని చూసి రాజు తన రాధ తిరిగివచ్చిందని నమ్ముతాడు. గౌరికూడా అతి నేర్పుతో రాధలా నటించి తనపట్ల రాజుకు గల నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది.

డాక్టరు సలహా ప్రకారం మాధవిని మదరాసుతీసుకెళ్ళి ఆమె మసలిన ప్రదేశాలు చూపిస్తాడు ఆనంధబాబు. మాధవికి తనగది చూపగానే జరిగిన కొన్ని సంఘటనలు గుర్తుకొస్తాయి. దాంతో గతం పూర్తిగా గుర్తుకువస్తుంది. కాని రాజునుమాత్రం వాళ్లు కల్సుకోలేకపోయారు.

గౌరి సేవలతో రాజు క్రమంగా తేరుకుంటాడు. అక్కడ మాధవి బిడ్డను కంటుంది. తాను రాజుకు తీరని అన్యాయం చేశానని, తన జీవితం చీకటిమయమైందని కుమిలిపోతూంది.

గౌరికి రాజుకు పెళ్ళి నిశ్చయమౌతుంది. పెళ్ళికి తండ్రిని రప్పించి అతను బాధపడేలా చెయ్యాలని నిశ్చయంతో గౌరి ఆనందబాబుకి, ఒక పెళ్ళిపత్రికపంపిస్తుంది. పార్వతీ ఆనందబాబులు ఊళ్లోలేని కారణంగా ఆ పెళ్ళిపత్రిక మాధవిచేతికందుతుంది. ఆ పత్రికమీద రాజుఫోటో ప్రింటయివుంటుంది. తాను హైదరాబాదులో ఉండగా తనకూ రాజుకూ బెంగుళూరులో పెళ్ళి ఎలాసంభవం? అని నిర్ఘాంతపోతుంది మాధవి. ఈ అయోమయ సంఘటన ఏంటో తెల్సుకోవాలని తక్షణం రాజును కల్సుకొనేందుకు బిడ్డతోసహా నౌకరు మల్లయ్యను తోడుతీసుకొని బెంగుళూరు బయలుదేరుతుంది మాధవి.

- మాధవి రాజును కల్సుకుంటుందా ?
- గౌరి మాధవి ఆవేదన తెల్సుకుంటుందా ?
- ఆనందబాబు పెళ్ళికి హాజరవుతాడా ?
- గౌరిని బిడ్డగా అంగీకరిస్తాడా ?
- ఫారెన్‌నుండి తిరిగివచ్చిన గోపాల్ మాధవి పెళ్ళిని కానిస్తాడా ?
- సావిత్రి గౌరికిచ్చిన లాకెట్ రహస్యం ఏమిటి ?

వెండి తెరపై చూడండి !

॥ శుభం ॥

పాటలు

రచన - రాజశ్రీ

పాడినవారు - పి. బి శ్రీనివాస్
(నటి) జమున అండ్ బృందం

స్త్రీ : పెళ్ళివారమండీ... ఆడ
పెళ్ళివారమండీ... మా
బాధ వినేదెవరండీ... ఓ

అందరు : పెళ్ళివారమండీ... ఆడ
పెళ్ళివారమండీ...

పురుషుడు : పెళ్ళివారమండీ—మగ
పెళ్ళివారమండీ—మా
పాట్లు వినేదెవరండీ... ఓ
పెళ్ళివారమండి— మగ

అందరు : పెళ్ళివారమండీ—

పురుషుడు : ఉడికీ ఉడకని వడ్డనలూ
చాలీ చాలని కట్నాలు

అందరు : అహ చాలీ చాలని కట్నాలు

పురుషుడు : పరువులు తీసే పద్ధతులన్నీ
చాలు చాలు యిక మార్చాలి ఇక
చాలు చాలు మరి మార్చాలి...

అందరు : పెళ్ళివారమండీ... మగ
పెళ్ళివారమండి ...

స్త్రీ : అడిగిన రొక్కం కక్కాలీ -
అడుగుల మడుగులు ఒత్తాలి

అందరు : వా రడుగుల మడుగులు ఒత్తాలి

స్త్రీ : నోటికి వచ్చిన కోరికలన్నీ
నోరుమూసుకొని తీర్చాలీ - మా
నోరుమూసుకొని తీర్చాలి...

అందరు : పెళ్ళివారమండి - ఆడ
పెళ్ళివారమండి ..

పురుషుడు : సీమ చదువుల మా అబ్బాయికి
లక్షల కట్నం యేదండి !-

అందరు : ఏదండీ

స్త్రీ : చక్కదనాల చుక్కను మించే
వధువే లక్షల విలువండీ-

అందరు : విలువండీ

పురుషుడు : ఘుమ ఘుమలాడే పన్నీరు
అత్తరువాసన లేవండీ ?-

స్త్రీ : కమ్మని నవ్వులు కురిపించే
అమ్మాయి చూపులె చాలండీ !

అందరు : పెళ్ళివారమండీ - ఆడ
పెళ్ళివారమండీ-

పురుషుడు : ఆడిన మాటలు తప్పేవారితో
సంబంధం మాకొద్దండీ !

స్త్రీ : మాటలకంటే కోటలకంటే
మనసే ఎంతో విలువండీ -

పురుషుడు : మాయలు పన్ని - మోసంచేసి-
వియ్యం పొందుట తగదండి ...

ముసలివాడు : ఏమిట్రా ఈ గొడవలు ...
వెయ్యి అబద్దాలాడైనా పెళ్ళి చెయ్యాలిగాని
ఆపుచేస్తారా ! కానివ్వండి ... పెళ్ళి

పిల్లలు : (నవ్వు)

అందరు : ఆలూ మగలూ హాయిగవుంటే
కావలసినదిక యేముంది !
ఒకరిని ఒకరు తెలుసుకొని
ఉంటే నేకద హాయి వున్నది
పెళ్ళివారమండీ - మేము
పెళ్ళివారమండీ !

రచన - రాజశ్రీ   పాడినవారు - పి. బి. శ్రీనివాస్, పి. సుశీల

రాజు : రాధా... రాధా... రాధా!
రాధ : ఓ హలో... ... ...
రాజు : అడుగుదామనివుంది నిన్నొకమాట...
పెదవిదాటి రాకున్నదీ నానోట...
తీయరాదా సిగ్గుపరదా
ఎవరు లేరుకదా!—
రాధ : అడుగుదామనివుంది నిన్నొకమాట -
పెదవిదాటి రాకున్నదీ నా నోట
ఇంతలోనె అంత ప్రేమ
కలిగెనెందుకనీ ?—
రాజు : పసిదానిగ నటియించీ
మగిదోచా వెందులకు ?—
రాధ : నే నెవరో తెలియక నే
నను పిలిచా వెందులకు ?—
రాజు : ఇదియేమి గడుసుతనం
రాధ : ఇదియేమి చిలిపితనం
రాజు : కాదు పడుచుతనం
అడుగుదామనివుంది, నిన్నొకమాట॥
రాజు : చిరునగవు, వెలయెంత ?
రాధ : నీమనసు తెలిపినంత!
రాజు చెలిమనసు ఖరీదెంత ?
రాధ : చెలికాడు వలచినంత!
రాజు : వలిచింది నీకె కదా?
రాధ : పిలిచింది నీవే కదా!
రాజు : తెలిసె ప్రేమకథా
రాధ : అడుగుదామని వుంది॥
రాజు : మన పరిచయ మొక కథగా
జరిగింది మొదటి రోజు —

రాధ : అ ప   ఫ తముగా
పెరిగింది   మమోజు -
రాజు : ఏనాటి అనుబంధమో !
రాధ : గత జన్మలో బంధమో !
ఇద్దరూ : ఎందుకీ స్నేహమో !
రాజు : అడుగుదామనివుంది నిన్నొకమాట॥
రాధ : ఇంతలోనే అంత ప్రేమ
కలిగె నెందుకనీ
ఇద్దరూ : అడుగుదామనివుంది నినొ కమాట॥

రచన - రాజశ్రీ   పాడినవారు - పి. బి శ్రీనివాస్, పి. సుశీల

రాజు : జీవితాన మరువలేము ఒకేరోజు
ఇరు జీవితాలు ఒకటిగ
ముడివేసే రోజు
అదే పెళ్ళిరోజు - పెళ్ళిరోజు
రాధ : జీవితాన మరువలేము ఒకేరోజు॥
రాజు : నిన్న చూడ నీవు నేను
ఎవరికెవరమో ?
రాధ : నేడు చూడ నీవు నేను
ఒకరి కొకరిమె
రాజు : రేపుచూడు పెళ్ళినాడు
మనము ఏకమై కలిసిపోదమే ॥జీవితాన॥
రాధ : నింగినుండి ందమామ
తొంగిచూచెనే
రాజు : మధురమైన తలపు లేవో
మనకు తెలిపెనే !
రాధ : ఊహాలన్ని - ఉరకలేసి
చిందులాడెనే
మనసు పొంగెనే ! ॥జీవితాన॥

రాజు : తలపులందు తెలియరాని
వేడి ఉన్నదీ ..
రాధ : వేడిసోకి కన్నెమనసు
కరుగు చున్నది —
రాజు : కన్నెమనసు కరుగువేళ
బిడియ మెందుకు –
రాధ : రాకు ముందుకు
ఇద్దరు : జీవితాన మరువలేము

రచన - రాజశ్రీ పాడినవారు - పి. బి. శ్రీనివాస్, జానకి

స్త్రీ : ఓ హెూ హెూయ్ !
పురుషుడు : ఓ హెూ హెూయ్ !
స్త్రీ : అహా యెగిరెగిరి పడుతోంది వయసు
తెరచాపల్లె వూగింది మనసు
ఊసులాడాలనీ
మోజు తీరాలనీ
హెయ్ రావయ్యా - మావయ్యా
పురుషుడు : అహా యెగిరెగిరిపడుతోంది వయసు
తెరచాపల్లె వూగింది మనసు
ఊసులాడాలని
మోజు తీరాలనీ -
హెయ్ రావమ్మా - సిలకమ్మా - రావమ్మా
స్త్రీ : ముచ్చటైన ఇచ్చకాల - వలయేశావూ
ఉచ్చులోన నన్ను నువ్వు పడతోశావూ
పురుషుడు : సుక్కలాటి సక్కదనం వూరించింది
సిక్కనైన పడుసుదనం కవ్వించిందీ-
స్త్రీ : సంౘెయేళా - సందుసూసి
సెంతసేరాలిరా హెూయ్ హెూయ్ హెూయ్
రావయ్యా - మావయ్యా !

పురుషుడు : ఓహోయ్ రావమ్మా సిలకమ్మా

స్త్రీ
పురుషుడు } : అహా యెగిరెగిరి

స్త్రీ : వాలుగాలి యీలుబట్టి - పడవెక్కాలోయ్
వొడుపునూసి వాటంగా తెడ్డెయ్యాలోయ్

పురుషుడు : వాలుగాలి యీలుబట్టి పడవెక్కానే-
వొడుపునూసి వాటంగా తేడ్డెస్తానే-

స్త్రీ : పోటుపోటు నూసుకుంటూ
ఒడ్డు సేరాలిరా హెయ్ హెయ్ హెయ్
రావయ్యా - మావయ్యా-

పురుషుడు : రావమ్మా - సిలకమ్మా !
అహా యెగిరెగిరి పడుతుంది వయసూ

స్త్రీ : తెరచాపల్లె వూగింది మనసూ

పురుషుడు : ఊసులాడాలనీ

స్త్రీ : మోజుతీరాలనీ
రావయ్యా। మావయ్యా
రావమ్మా - సిలకమ్మా -

రచన - రాజశ్రీ పాడినవారు - పి. బి. శ్రీనివాస్

రాజు : ఆనాటి చెలిమి ఒకకల
కలకాదు నిజము ఈకధ
మనసులోని మమతలన్నీ
మరచిపోవుట యెలా ? ॥ఆనాటి॥

మనసనేదే లేనినాడు
మనిషికేదీ వెల ?
మమతనేదే లేనినాడు
మనసు కాదది శిల !

చందమామే రానినాడు
లేదులే వెన్నెల
ప్రేమనేదే లేనినాడు
బ్రతుకులే వెల వెల! ॥ఆనాటి॥
ఒక్కసారి వెనుక తిరిగి
చూచుకో జీవితం
పరిచయాలు అనుభవాలు
గురుతు చేయును గతం ॥ఆనాటి చెలిమి॥

రచన - రాజశ్రీ పాడినవారు - పి. బి. శ్రీనివాస్

రాజు : మగువల వలలో
మగవారేలో
తెలిసి తెలిసి పడతారు
నిజము నెరిగినా
మనసు విరిగినా
గతము మరచిపోలేరు- ॥మగువ॥

మైకములోనా
లోకము మరచీ
పలుకలేదు ఈ మాట...
మనసే వుంటే
నాకథ వింటే
నమ్మగలరు నా మాట ॥మగువల॥

నీవే నేనూ
అనుకున్నాను
నిన్ను నమ్మి ఒకనాడు
హృదయము నీదై
వేదన నాదై
బ్రతుకలేను ఈ నాడు ॥మగువల వలలో॥

రచన - రాజశ్రీ　　　　　　　　　పాడినవారు - పి. సుశీల

రాధ　:　లాలీ లాలీ లాలీ లాలీ లాలీ లాలీ జో

జీవితాన మరువలేము ఒకేరోజు
ఇరు జీవితాలు ఒకటిగ
ముడివేసే రోజు
అదే! పెళ్ళిరోజు - పెళ్ళిరోజు

తల్లి బాధ చూడలేక
కుములుచుంటివా ?
తండ్రి మోము చూపమనుచు
అడుగుచుంటివా
బదులు నీకు తెలుపలేక
మూగనైతిరా...
మనసు రాయిగా- 　　　　　॥జీవితాన॥

కన్నతల్లి చేసుకొన్న పాపఫలితమో
చీకటైన తల్లి మదిని నీవుదీపమో
కన్నవారు కలియురోజు
రాకపోవునా...
బ్రతుకు మారునా...

లాలీ లాలీ లాలీ... ॥జో॥

సాంకేతిక నిపుణులు

కథ, స్క్రీన్ ప్లే	రామ్ & జామ్
మాటలు, పాటలు	రాజశ్రీ
సంగీతం	ఎం. ఎస్. శ్రీరామ్
ప్లేబాక్	పి. బి. శ్రీనివాస్, పి. సుశీల, ఎస్. జానకి & (నటి) జమున
ఛాయాగ్రహణం	అన్నయ్య
కూర్పు	బి. హరినారాయణ
కళ	వి. రాజేంద్రకుమార్
నృత్యం	చిన్ని, సంపత్
దుస్తులు	వై. వెంకట్రావ్
మేకప్	పి. వి. కృష్ణ, కె. మాధవరావ్, జి. సత్యం, భద్రయ్య
స్టంట్	సాంబశివరావు
స్టిల్స్	మోహన్‌శ్రీ - జగన్ (మోహన్ బ్రదర్స్)
పబ్లిసిటీ	రూప్‌కళా
ప్రెస్ పబ్లిసిటీ	సువర్ణ
ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి	పానుగంటి శేషగిరిరావు
ప్రొడక్షన్ మేనేజర్	రోమి
అసిస్టెంట్ ఎడిటర్	సిహెచ్. వెంకటేశ్వరరావు
మ్యూజిక్ అసిస్టెంట్	ఏ. ఏ. రాజ్
అసోసియేట్ డైరెక్టర్స్	బి. హరినారాయణ, పి. త్యాగరాజు
స్టుడియో	వీనస్

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్స్, విజయవాడ-3.



అత్యం సోమేశ్వరరావు సమర్పించు

సూర్య చిత్రా వారి

పెళ్లి రోజు

దర్శకత్వం: మానాపురం

నిర్మాతలు: M S. శ్రీరామ్-K. నాగేశ్వరరావు





సౌత్ ఆంధ్ర శ్రీ నటరాజ్ పిక్చర్స్ - విజయవాడ

నార్త్ ఆంధ్ర అప్సర పిక్చర్స్ - రాజమండ్రి

నైజామ్ .....గౌరి........ - గుంటకల్లు